సాక్షి
పల్నాడు
9
శనివారం ၊ 4 ၊ మే ၊ 2024



క్రోసూరులో సీఎం వైఎస్ జగన్‌ను చూసేందుకు భవనాలపైకి ఎక్కిన జనం



మధ్యాహ్నం 2.00 గంటలకు
పల్నాడు జిల్లా క్రోసూరులో జరిగిన సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభకు పోటెత్తిన జనసందోహంలో ఓ భాగం

క్రోసూరులో జనకెరటం

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు పోటెత్తిన జనం
- మిట్ట మధ్యాహ్నం 44 డిగ్రీల ఉష్ణోగ్రతనూ లెక్కచేయని అభిమానసంద్రం
- మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తామంటూ మిన్నంటిన నినాదాలు
- చంద్రబాబు మేనిఫెస్టోను మేం నమ్మం అంటూ ఛీకొట్టిన ప్రజానీకం
- ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు పేరు చెప్పగానే జేజేలతో కేరింతలు
- ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించుకుంటామంటూ గొంతులు కలిపిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

సాక్షి, నరసరావుపేట: 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత అయినా వారి ముఖాల్లో ఎలాంటి అలసట కనిపించలేదు.. అభిమాన నేతను చూసిన ఆనందమే కనిపించింది. అభిమాన తరంగం ముందు భానుడి భగభగలు ఆత్మీయ జల్లులా మారాయి. ఉప్పెనలా తరలివచ్చిన స్టార్ క్యాంపెయినర్లకు ఎండ ప్రభావం అడ్డురాలేదు. జననేత రాకతో క్రోసూరు జనసంద్రమైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. పెత్తందారులకు కొమ్ముకాసి పేదల ఆశలను వమ్ముచేసిన బాబుపై పంచ్ డైలాగులతో జగనన్న విరుచుకుపడుతున్న తీరుకు పల్నాడు ప్రజలు ఫిదా అయిపోయారు. నువ్వే మా నమ్మకం ... మళ్లీ నువ్వే రావాలి జగన్ అంటూ నినదించారు. క్రోసూరు సీఎం జగనన్న సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సీఎం బహిరంగసభలో మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

మీ భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు

మరో 10 రోజుల్లో జరిగే కురుక్షేత్ర యుద్ధం కేవలం ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకొనే ఎన్నికలు కాదని, మీరు వేసే ఓటు మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు, పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపేనన్నారు. దీనికి ఫ్యాన్ గుర్తుకే మళ్లీ ఓటేస్తామని ప్రజలు స్పందించారు. ఈ 59 నెలల్లో లంచాలు, వివక్షలేని పాలన అందించామని, ఒక్కసారి ఆలోచన చేసి మంచి జరిగితేనే ఓటు వేయాలని సీఎం జగన్ కోరారు. చంద్రబాబు మేనిఫెస్టో మోసాల పుట్ట అని సీఎం పేర్కొన్నారు. 2014లో ఏం చెప్పాడు, 2014 నుంచి 2019 మధ్య ఎంతటి మోసపూరితమైన పాలన అందించాడో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. 2014 మేనిఫెస్టోను చూపించి అందులో రాసిన హామీలు అమలయ్యాయా అని ప్రశ్నించారు.

సిద్ధమా...

సీఎం వైఎస్ జగన్ బహిరంగసభ వద్దకు చేరుకోగానే జగన్నినాదంతో ఆ ప్రాంతం మారుమోగింది. సీఎం ప్రసంగిస్తున్నంత సేపు నాయకులు, అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. ప్రసంగంలో సీఎం సిద్ధమా.. అనే పిలుపునకు సభికులంతా పిడికిలి బిగించి మేమంతా సిద్ధం అంటూ గట్టిగా నినాదాలు చేశారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జగన్ ప్రసంగిస్తున్న సమయంలో గొంతు కలిపి బాబుకు వ్యతిరేకంగా నినదించారు.



నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను పరిచయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్



ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావును పరిచయం చేస్తున్న సీఎం





మేమంతా సిద్ధం.. సీఎం వైఎస్ జగన్ ప్రసంగానికి చేతులెత్తి ఆమోదం తెలుపుతున్న జనం



ఫ్యాన్ గుర్తు చూపుతున్న సీఎం వైఎస్ జగన్



ఎండ తాకిడికి హెల్మెట్ ధరించిన మహిళ



జగన్‌ను చూసేందుకు ఉత్సాహపడుతున్న చిన్నారి


శంకరరావు, అనిల్‌లను ఆదరించండి

- నంబూరు శంకరరావు అన్న మంచివాడు మంచి చేయాలనే ఉద్దేశంతో ఉన్నవాడని సీఎం జగన్ అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఓ రెండడుగులు ముందుంటాడన్నారు. తనపై కొంతమంది కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నా టికెట్ ప్రకటించమని అన్న నన్ను కలసి కోరాడని చెప్పారు. ఆయనను గెలిపిస్తే పెదకూరపాడు ప్రజలకు మరింత మేలు చేస్తాడన్నారు. శంకరరావును మరోసారి ఆశీర్వదించమని సీఎం కోరారు.
- అనిల్ నా తమ్ముడు, యువకుడు, ఉత్సాహవంతుడు మంచి చేయడానికి ముందుకు వచ్చాడు. మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు అనిల్‌పై ఉంచాలని సవినయంగా కోరుతున్నానన్నారు.



మాట ఇస్తే తప్పని మొనగాడు జగనన్న...

మంత్రి అంబటి రాంబాబు



మాట ఇస్తే తప్పని మొనగాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహరెడ్డి అయితే, మాట ఇస్తే మోసం చేసే మోసగాడు చంద్రబాబు నాయుడు. ఐదేళ్ల సుభిక్ష పాలన అందించిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాజకీయాల్లోకి వచ్చిన రోజు నుంచి ఈ రోజు వరకు మేనిఫెస్టోలో చెప్పిన విషయాలను అమలు చేయని దుర్మార్గుడు చంద్రబాబు. గతంలో రైతు రుణమాఫీ అని చెప్పాడు చేశాడా...? నిరుద్యోగ భృతి అన్నాడు ఇచ్చాడా...? ఒక్కటంటే ఒక్కటి చేయలేదు. ఇలాంటి వ్యక్తికి ఓటు వేసేందుకు మనకు వేలు వస్తుందా..? ఉమ్మడి మేనిఫెస్టోలో ఒక పార్టీ కనీసం చేయి కూడా వేయలేదు. శంకరరావు కనీవిని ఎరుగని రీతిలో పెదకూరపాడు ప్రజలు ఓటు వేసి గెలిపిస్తారు. ఉమ్మడి అభ్యర్థి వచ్చిన దారిలో తిరిగి గుంటూరు వెళ్తారు. నంబూరు కుటుంబానికి చేతికి ఎముక లేదు. పేదలకు సేవ చేయాలనే భావన ఉన్న వ్యక్తి శంకరరావు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేయండి. ఉమ్మడి పార్టీ పార్లమెంట్ సభ్యులు నిన్నటి వరకు మన పార్టీలో ఉండి నేడు తుక్కు సైకిల్ ఎక్కారు. కానీ మోసం చేసిన వారిని ప్రజలు తుక్కు తూక్కుగా ఓడిస్తారు. ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలి.

అభివృద్ధి చూసి ఓటు వేయండి...

ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు

2019కు ముందు పెదకూరపాడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమరావతి -బెల్లంకొండ రోడ్డు వేస్తున్నాం. నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు పులిచింతలపై బ్రిడ్జి నిర్మిస్తున్నాం. పెద్ద మద్దూరు వద్ద బ్రిడ్జి నిర్మిస్తున్నాను. అన్ని గ్రామాలకు రోడ్లు వేశాను. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే ఇంత అభివృద్ధి చేయగలిగాను. ఆసుపత్రులు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్, దేవాలయాలు అభివృద్ధి చేశాను. రాబోయే రోజుల్లో పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు, తాళ్లచెరువు, మండేపూడి, పీసపాడు ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేస్తాను. పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి ఈ ఎత్తిపోతల పథకాలు నిర్మించి నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరు ఇబ్బందులు లేకుండా చేస్తాను. నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించేందుకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తా. చంద్రబాబు నాయుడుకు ఓటు వేస్తే ప్రభుత్వ పథకాలు పోతాయి. ఇంత అభిమానం చూపిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు.

క్లుప్తంగా

ఇంటర్‌లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం ట్రస్ట్ ద్వారా పదవ తరగతిలో 400 మార్కులు దాటిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ పూర్తి ఉచితవిద్యను అందించనున్నట్లు ఆశ్రమ వంశ పారంపర్యం ధర్మకర్త చింతాడ లలితాంబ మాతాజీ శుక్రవారం తెలిపారు. ట్రస్ట్ కళాశాల ద్వారా కాలేజ్ ఫీజు, పాఠ్య,నోట్ పుస్తకాలు, బస్, హాస్టల్ వసతి అందిస్తామన్నారు. గత సంవత్సరం ట్రస్ట్ ద్వారా ఉచిత ప్రవేశం పొందిన విద్యార్థులు జూనియర్ ఇంటర్‌లో 452 మార్కులు, సీనియర్ ఇంటర్‌లో 953, 952 మార్కులు సాదించరన్నారు.ఈ విద్యా సంవత్సరం కూడా ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో 25 మంది బాల, బాలికలకు పూర్తి ఉచిత విద్య అందించేందుకు నిర్ణయించామన్నారు. కుల, మత ప్రాధాన్యత లేకుండా ఎవరైనా ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఈ ఉచిత విద్యా పథకాన్ని ఆశ్రమం కొనసాగిస్తున్నదన్నారు. పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని, అవసరమైన వారు తమ దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ లోగా శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం, గుంటూరు రోడ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా అనే చిరునామాకు పంపాలని ఆమె కోరారు. ఎంపికైన విద్యార్థులకు వేర్వేరుగా తరగతులు, హాస్టల్ వసతి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 944038 3782, 9491300312 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అక్రమ మద్యం పట్టివేత



అమరావతి : స్థానిక విజయవాడ రోడ్డులో సుమారు 120 తెలంగాణ మద్యం క్వార్టర్ బాటిల్స్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అమరావతి పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఐ పవన్ కుమార్ అందించిన సమాచారం మేరకు శుక్రవారం వేకువ జామున విజయవాడ రోడ్డులో వైకుంటపురం గ్రామం నకు చెందిన గంగోలు సురేష్, కుమ్మరి బాలయ్యలు ఒకమోటార బైక్ పై, బట్టు తరుణ్ కుమార్, బట్టు పుష్పరాజు మరోమోటార్ బైక్ మీద మద్యం బాటిల్స్‌ను ఒక గోతం సంచిలో వారి మధ్యలో పెట్టుకుని వెళుతున్నారు. ఈ క్రమంలో అమరావతి పోలీసులు వారిని వెంబడించగా బట్టు తరుణ్ కుమార్, బట్టు పుష్కరాజు, కుమ్మరి బాలయ్య పారిపోయారు. వారిలో గంగోలు సురేష్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న గోతం సంచిలో ఉన్న తెలంగాణకు చెందిన 120 ఓల్డ్ అడ్మిరల్ 180 ఎంఎల్ మద్యం బాటిళ్లను స్వాదీనపరుచుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీకి ఓటు వేస్తే రాష్ట్రం సర్వనాశనమే

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- కంటెపూడి, కట్టావారిపాలెంలో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



కట్టావారిపాలెంలో మంత్రి అంబటి రాంబాబుకు హారతి పడుతున్న మహిళలు

సత్తెనపల్లి: అబద్ధాలు, వంచన, వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు అని, అతని మాటలు నమ్మి ఎవ్వరూ మోసపోవద్దని, టీడీపీకి ఓటు వేస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం కంటెపూడి, కట్టా వారిపాలెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రచారానికి మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వ్యక్తిగత స్వార్థంతో నాయకులు వెళ్లినా సంక్షేమ పథకాల లబ్ధి పొందిన పేద వర్గాలందరూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉన్నారన్నారు. మధ్యవర్తులు లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా పారదర్శకంగా లబ్ధిదారుల ఖాతాకే జమ చేయడం ద్వారా రాష్ట్రంలో సరికొత్త సంక్షేమ విప్లవాన్ని జగనన్న తీసుకువచ్చారన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా ప్రతి రూపాయి లబ్ధిదారులకే చేరడంతో పేద ప్రజల హృదయాల్లో జగనన్న సుస్థిర స్థాయిలో నిలిచిపోయారన్నారు. ప్రతి గ్రామంలోనూ గమనిస్తున్నానని, బడుగు, బలహీన వర్గాలలో జగనన్నపై అపారమైన ఆదరణ ఉందన్నారు. ఖచ్చితంగా విశ్వాసంతో చెప్పగలనని, రానున్నది వైఎస్సార్ సీపీ ప్రభంజన మేనన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పట్ల జనంలో ప్రత్యేక నమ్మకం ఉందన్నారు. సంక్షేమ పథకాలు, విశ్వసనీయ మేనిఫెస్టో గేమ్ చేంజర్ గా మారనుందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటించిన అర్ధకూటమి మేనిఫెస్టో పట్ల ప్రజల్లో విశ్వాసం లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఖజానాను పప్పు బెల్లాల్లాగా పంచి పెడుతున్నాడని, రాష్ట్రం శ్రీలంక కానుందని విమర్శించాడన్నారు. మరి అదే పథకాలను చంద్రబాబు నాయుడు పేరు మార్చి అధిక మొత్తంలో అమలు చేస్తే రాష్ట్రం ఏమవుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ధైర్యంగా చెప్పుకుని జనంలోకి వెళుతున్నామని, చంద్రబాబు తన హయాంలో చేసిన ఒక్క పథకాన్ని చెప్పి ఓట్లు అడగాలని చంద్రబాబుకు హితవు పలికారు. పలు మందిరాలను సందర్శించి సర్వమత ప్రార్థనలు చేశారు.అనంతరం ప్రచార రథం పై ప్రధాన వీధుల్లో పర్యటించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చెవుల ఒకులేశ్వరరావు, స్థానిక నాయకులు తూమాటి సాంబశివరావు,దేవినేని నాగేశ్వరరావు, రామాంజనేయులు, గుంటగాని తిరుపతిరావు, కంటెపూడి సర్పంచ్ యమునా బొబ్బిలి, జంగా.చంద్రశేఖర్‌రెడ్డి, మందాల శంకరారెడ్డి, కళ్ళం రాధాకృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, తెలగ సంఘ నాయకుడు ఆకుల శివయ్య, జడా ప్రసాద్, నాయకులు ఉన్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే ముస్లింలకు మేలు

- చిలకలూరి పేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- పట్టణంలోని 24వ వార్డులో ఎన్నికల ప్రచారం
- ఘనస్వాగతం పలికిన వైఎస్సార్ సీపీ నాయకులు



ఎన్నికల ప్రచారంలో కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: వైఎస్సార్‌సీపీలోనే ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం లభించిందని పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 24 వార్డులో శుక్రవారం పర్యటించారు. పార్టీ నాయకులు, యువకులు, మహిళలు కావటికి పుష్పగుచ్ఛాలను అందజేసి, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. వార్డులోని అమీమియా మసీదు వద్ద నుండి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు కల్పించిన 4శాతం రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నా..కూటమిలో భాగస్వాములైన టీడీపీ, జనసేన పార్టీల నేతలు చంద్రబాబు, పవన్ మాట్లాడకపోవటం సిగ్గుచేటు అన్నారు. ముస్లింలను టీడీపీ కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుందంటూ విమర్శించారు. ముస్లిం వర్గీయులకు డిప్యూటీ సీఎంతో పాటు మేయర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితర పదవులు కేటాయించారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో ముస్లింలకు 7 ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి, వారిపై ప్రేమను చాటుకున్నారన్నారు. అర్చకులు, పాస్టర్లు, ఇమామ్‌లకు ఏటా ఆర్థిక సాయం అందించటం అనేది రాష్ట్ర చరిత్రలో ఎన్నడు జరగలేదని చెప్పారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా చైర్మన్ పదవిని ముస్లింలకు అవకాశం కల్పించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వందే అన్నారు. షేక్ దరియావలిని ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హోదా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే లభించదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రదాత జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ముస్లింలంతా సమిష్టిగా మద్దతు నివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, 24,29 వార్డు కౌన్సిలర్లు షేక్ కరీముల్లా, షేక్ యాసుఫ్‌ఆలీ, కో ఆప్షన్ సభ్యుడు పోలిశెట్టి మస్తాన్‌రావు, బక్షుమేస్త్రీ, పార్టీ వార్డు కన్వీనర్ సయ్యద్ బాజీషహీద్‌బాబా, బూత్ కన్వీనర్ గుడికందుల శ్రీనివాసరావు, నాయకులు షేక్ బాజానీ, కరీముల్లా, బాష, జనరేటర్ మస్తాన్, కౌన్సిలర్లు షేక్ మీరాబి, శ్రీలక్ష్మి, భారతి, నాగూర్, భరత్, విల్సన్, సీనియర్ నాయకులు తాళ్ల అంజిరెడ్డి, బషీర్‌మేస్త్రీ, గేరా లింకన్, అరటికాయల కరీముల్లా పాల్గొన్నారు.

యార్డులో 65,876 బస్తాల మిర్చి విక్రయం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 50,957 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 65,876 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ. 18,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 20,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 48,249 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

రజకులకు వెన్నుదన్నుగా ఉంటాం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



రజకుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాసుమహేష్‌రెడ్డి.

పిడుగురాళ్ల: రజకులకు అన్ని రంగాల్లో వెన్నుదన్నుగా ఉన్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జానపాడు రోడ్డులోని శుభమస్తు కల్యాణ మండపంలో రజకుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని రజక వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు, కో ఆప్షన్ సభ్యులు శెట్టుపల్లి పూర్ణ, రజక సంఘాల లీగల్ సెల్ కార్యదర్శి కంభంపాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ దుస్తులను మల్లెపువ్వులా ఉతికి, శుభ్రంగా ఉంచే రజకుల మనసు కూడా సున్నితంగా ఉంటుందన్నారు. వారికి రాజకీయంగా, ఇతర రంగాల్లో అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, త్వరలోనే రాజకీయంగా రజకులకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న జంగా కృష్ణమూర్తిని ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తామని ఆశ చూపించి టీడీపీ ఇవ్వకుండా మోసం చేసి లావు కృష్ణదేవరాయలకు మాత్రం టికెట్ అవకాశం కల్పించారు. చంద్రబాబుకు నాయుడు ధనికులకు, వారి సామాజికవర్గానికి తప్పితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను మోసం చేస్తాడని తేటతెల్లమైందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తాను రూ 500 కోట్లతో వైద్యశాల, మెడికల్ కాలేజీ నిర్మిస్తున్నామని, బైపాస్ రోడ్డు రైల్వే బ్రిడ్జి పూర్తి చేశామని, పిడుగురాళ్ల పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ చేశామన్నారు. జానపాడు రోడ్డు రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయని, ప్రతి గ్రామంలో, పట్టణంలో అభివృద్ధి చేశామన్నారు. భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు గురజాల మేనిఫెస్టోను కూడా విడుదల చేయటం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కంభంపాటి కోటేశ్వరరావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు శెట్టుపల్లి పూర్ణ, రజక సంఘాల నాయకులు శ్రీనివాసరావు, అక్కినపల్లి రమేష్, దేవరపు రత్తయ్య, బండి శ్రీనివాసరావు, బండి రవి, గోగుల హనుమంతరావు లతోపాటు నియోజకవర్గంలోని రజక సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు

ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



ప్రచార రథం పైనుంచి ఓటర్లకు అభివాదం చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మండలంలోని అన్నవరం, మునమాక, ముత్తనపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు వెళ్లిన డాక్టర్ గోపిరెడ్డి బృందానికి గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి సన్మానించారు. పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ప్రజలంతా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలన్నారు. చంద్రబాబు ఎన్నికల కమిషనర్‌కు పెట్టిన ఫిర్యాదు వల్లే వృద్ధులు పింఛన్లను బ్యాంకుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వలంటీర్ల ద్వారా ఉదయాన్నే పింఛన్‌లు అందించే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంటే చంద్రబాబు పిటిషన్లు వేసి వృద్ధులను నానా ఇబ్బందులకు గురిచేశారన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్చుకోలేకనే కడుపు మంటతో చంద్రబాబు ఇలాంటి పనులు చేస్తున్నారని ఆయన వ్యక్తం చేశారు. కూటమి కుట్రలను ఓటు ద్వారా ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ గడ్డం వెంకట్రావు, చపారపు గోపాల్‌రెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, గానుగపంట ఉత్తమ్‌రెడ్డి, అన్నెం పున్నారెడ్డి, గెల్లి కోటిరెడ్డి, పునుగోటి వెంకట్రావు, ఇగుటూరి రంగారెడ్డి, చపారపు సంజీవరెడ్డి, మోతుకూరి వెంకటేష్, వాసుదేవరెడ్డి, కల్లం శివారెడ్డి, కామినేని వెంకయ్య, పడాల చక్రారెడ్డి, గుండాల వెంకటేష్, రాజనాల వెంకటేశ్వరరెడ్డి, కాల్వ చిన్న, పల్లపు అంజయ్య, గెల్లి బ్రహ్మారెడ్డి, బత్తుల రామకృష్ణ, సయ్యద్ కరిముల్లా, సయ్యద్ జాన్‌సైదా, అల్లాభక్షు, చినమస్తాన్‌వలి, ఖాశిం సాహెబ్, కొర్రబండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పదవులిచ్చి గౌరవిస్తే అవమానించడమా ?



సమావేశంలో మాట్లాడుతున్న మండల బీసీ నాయకులు

అమరావతి: ఉన్నతమైన పదవులిచ్చి గౌరవిస్తే అవమానించారని మేకల హనుమంతరావు మాట్లాడడాన్ని అమరావతి మండల వైఎస్సార్సీపీ నాయకులు ఖండించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా వైఎస్సార్ సీపీ బిసి విభాగం మాజీ అధ్యక్షుడు కోవూరి సునీల్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ పుట్టిన నాటి నుంచి సేవ చేస్తున్నానని చెబుతున్న హనుమంతరావు 2014లో బీఎస్పీ తరపున ఎంపీగా పోటీ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు పార్టీకి రాజీనామా చేసి మంచి చేసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావుపై బురదచల్లటం దారుణమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ వద్దంటున్నా ఒప్పించి ఎంపీపీని చేసింది ఎమ్మెల్యే శంకరరావు కాదా అని ప్రశ్నించారు. మేకల హనుమంతరావు తన మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలని హితవు పలికారు. భవిష్యత్‌లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావును, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ గురించి చెడుగా మాట్లాడితే వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పెదకూరపాడునియోజవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మంచి మెజారిటీతో గెలుస్తారన్నారు. మరోసారి తప్పుడు ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, జడ్పి కోఆప్షన్ సభ్యుడు షేక్ హాష్మీ, మండల వైఎస్సార్‌సీపీ బిసి నాయకులు అలా లక్ష్మీనారాయణ, నల్లిబోయిన శ్రీనివాసరావు, శివరామకృష్ణ, పాపారావు,ఆదాం, మన్సూర్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే మాదిగలకు సామాజిక న్యాయం

మాదిగ మహాసేన నాయకులు కె. ప్రేమ్‌కుమార్

వినుకొండ (నూజెండ్ల): దేశంలో ఎక్కడ్చి లేనివిధంగా మాదిగలకు 'సామాజిక న్యాయం అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మాదిగ మహాసేన స్టేట్ యూత్ సెక్రటరీ కొరిటిపాటి పేంరమ్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల పాలనలో మాదిగలకు ఎమ్మెల్యే సీట్లతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందాయన్నారు. ఎక్కడా లేని విధంగా మాదిగలకు స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించారని, మాదిగలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేసినట్లు చెప్పారు. ఇచ్చిన మాటప్రకారం నామినేటెడ్ పదవుల్లో కూడా ప్రాధాన్యతనిచ్చినట్లు చెప్పారు.

మందకృష్ణ మాదిగ మాటలు నమ్మొద్దు: మందకృష్ణ మాదిగ తెలంగాణా రాష్ట్రానికి చెందిన వ్యక్తి అని, ఎస్సీ వర్గీకరణ దేశవ్యాప్త అంశమని కేవలం వర్గీకరణ పేరుతో మాదిగలను తప్పు దోవ పట్టిస్తున్నారని చెప్పారు. రాజకీయ స్వార్థం కోసం పనిచేసే వ్యక్తి మందకృష్ణ అని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ అభ్యర్థుల విజయం కోసం పర్యటిస్తు ప్రచారం చేపట్టినట్లు చెప్పారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మానాయుడు, ఎంపీ అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ విజయం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహాసేన నాయకులు కూచిపూడి గోపి, యల్లమంద, రమేష్, శ్రీకాంగ్, వెంకట్రావు, జార్జ్, స్థాని నాయకులు కళ్యాణ్, జోయల్, సందీప్ పాల్గొన్నారు.

19న టెన్త్ నూతన పాఠ్య పుస్తకాలపై శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి నూతన పాఠ్యాంశాలపై జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఈనెల 19న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ లాం లోని చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఫిజికల్ సైన్స్, బయాలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్‌పై నిష్ణాతులైన ఉపాధ్యాయులతో కల్పించే శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ పాల్గొనవచ్చునని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే ఉపాధ్యాయులు వారి పేరు, పాఠశాల పేరు, సబ్జెక్టు, ఫోన్ నంబరు వివరాలను 83099 65083, 99480 15701, 97035 79996 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపాలని సూచించారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. జాన్‌బాబు, బి.ప్రసాద్, ఫణికుమార్, చావా శ్రీనివాస్, జి.వెంకటరావు, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 50 టీడీపీ బీసీ కుటుంబాలు



ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడిపీ బీసీ కుటుంబాలు

అచ్చంపేట: స్థానిక రాజీవ్‌నగర్ కాలనీ, టీడీపీకి చెందిన 50 బీసీ వడియరాజుల కుటుంబాలకు చెందినవారు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. గత అయిదేళ్లుగా పొందుతున్న సంక్షేమ లబ్ధికి కృతజ్ఞతగా తామంతా వైఎస్సార్ సీపీలో చేరుతున్నామని, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గెలుపుకోసం కృషిచేస్తామని వారు తెలిపారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని మెడికల్ విద్యార్థి మృతి

మరో ఇద్దరి పరిస్థితి విషమం

మల్కాపురం (విశాఖ జిల్లా): ఎన్నో ఆశలు..భవిష్యత్తులో వైద్యులుగా స్థిరపడాలని ఎన్నో కలలగన్నారు. చదువుల కోసం జిల్లాలు దాటి విశాఖ వచ్చారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన షేక్‌జానీ, అనంతపురం ప్రాంతానికి చెందిన సత్యకుమార్, శ్రీకాకుళానికి చెందిన ప్రమోద్‌లు కొమ్మదిలోని గాయత్రి మెడికల్ కళాశాలలో మెడిసన్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. ఈ ముగ్గురు ఒకే ద్విచక్రవాహనంపై యారాడ, గంగవరం బీచ్‌కు శుక్రవారం తెల్లవారుజామున బయలుదేరారు. మల్కాపురం పోలీసు స్టేషన్ రోడ్డు నుంచి సింధియా వైపు వెళుతుండగా షిప్‌యార్డ్ కమర్షియల్ కాంప్లెక్స్ సమీపంలో ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. ఈ సంఘటనలో షేక్‌జానీ అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. సత్యకుమార్, ప్రమోద్‌కు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో డివైడర్ పనులు జరుగుతున్నాయి. తవ్విన వ్యర్థాలను తరలించేందుకు అక్కడ ట్రాక్టర్ వచ్చింది. ఇది గుర్తించలేని యువకులు ట్రాక్టర్‌ను ఢీకొట్టారు.తీవ్రంగా గాయపడిన వారిని కేజీహెచ్‌లో చేర్పించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. షేక్‌జానీ మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. జరిగిన సంఘటనపై విచారణ జరుపుతున్నామని మల్కాపురం ఇన్‌చార్జ్ సీఐ దాశరథి చెప్పారు.

జిల్లా జైలులో ములాకత్ వేళల్లో మార్పు

నగరంపాలెం: వేసవి వేడిగాడ్పుల దృష్ట్యా జైళ్ల శాఖ ప్రధాన కార్యాలయం ఉత్తర్వులు మేరకు గుంటూరు జిల్లా జైలులో ఇంటర్వ్యూ(ములాకత్) వేళల్లో మార్పులు చేసినట్లు జిల్లా జైలు సూపరింటెండెంట్ కె.రఘు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్శకుల, ఖైదీల సౌలభ్యం శ్రేయస్సు దృష్ట్యా ఇంటర్వ్యూ(ములాకత్)లో తీసుకొచ్చిన మార్పులు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. కొత్త ఇంటర్వ్యూ (ములాకత్) వేళలు ఉదయం సెషన్ 8 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ సవరించిన వేళలు వచ్చే నెల 15 వరకు ఉంటుందని, సందర్శకులు సహకరించాలని సూపరింటెండెంట్ కోరారు.

ఓటమి ఎరుగని నేత పీఆర్కే

ఐదోసారి విజయం దిశగా అడుగులు..



మాచర్ల: మాచర్ల నియోజకవర్గ చరిత్రలో ఇంతవరకు ఐదుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన చరిత్ర ఏ ఒక్కరికీ లేదు. ఆ ఘనత వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) సొంతం చేసుకున్నారు. ఇప్పటికే పోటీ చేసిన నాలుగు సార్లు పీఆర్కే విజయకేతనం ఎగురవేశారు. ఐదవ సారి విజయం సాధించే దిశగా సాగుతున్నారు. రాజకీయ వారసత్వ కుటుంబం నుంచి వచ్చిన పీఆర్కే 2009లో దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో అప్పట్లోనే తన సత్తా చాటి మాచర్ల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికయ్యే ముందుగా వెల్దుర్తి మండల జెడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఓటమి ఎరుగని నాయకుడిగా రికార్డు సృష్టించారు. ఇంతవరకు మాచర్ల నియోజక వర్గంలో 1954 నుంచి ఇప్పటివరకు ఐదు సార్లు పోటీ చేసిన ఘనత ఎవరికీ లేదు. అదే విధంగా రెండవ సారి గెలిచిన ఎమ్మెల్యే ఎవ్వరూ మాచర్ల నియోజకవర్గంలో లేరు. ఈ రెండు రికార్డులను పీఆర్కే అధిగమించి పోటీ చేసిన 2009, 2012, 2014, 2019 ఎన్నికల్లో విజయం సాధిస్తూనే వస్తున్నారు. తిరిగి ఐదవ సారి విజయం సాధించే దిశగా ఆయన ప్రచారం ముమ్మరంగా సాగిస్తూ, ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. 2009లో పీఆర్కేపై పోటీచేసి ఓడిపోయిన టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డే.. 2024లో కూడా ప్రత్యర్థి కావడం గమనార్హం. సీఎం జగన్ నేతృత్వంలో నియోజకవర్గంలో ఎన్నడు జరగని అభివృద్ధి, సంక్షేమం జరిగిన నేపథ్యంలో పీఆర్కే ఐదోసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.

తనిఖీల్లో రూ.12.50 లక్షలు స్వాధీనం

ముప్పాళ్ళ: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కారులో నగదుతో ప్రయాణిస్తున్న వ్యక్తి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నట్లు ముప్పాళ్ల ఎస్ఐ పి.హజరతయ్య శుక్రవారం తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురు నరసరావుపేట–సత్తెనపల్లి ప్రధాన రహదారిపై పోలీసు సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన మెడబలిమి రాజేష్‌కుమార్ సత్తెనపల్లి నుంచి కారులో రూ.12.50 లక్షల నగదుతో వెళుతున్నట్లుగా గుర్తించారు. నగదుకు సంబంధించి ఎటువంటి రశీదులు లేకపోవటంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఏడులోపు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయండి

నరసరావుపేట: ఓటరు సమాచార స్లిప్పులను ఈనెల ఏడో తేదీలోపు సంబంధిత ఓటర్లకు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలునుంచి రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ స్లిప్పులను త్వరితగతిన అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి స్లిప్పులను అందజేయాలన్నారు. అడ్రస్లు లేని ఎపిక్ కార్డులను సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఓటర్లకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదో తారీఖున నిర్వహించే సెక్టర్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఈవీఎంల భద్రతపై తగు సూచనలు సలహాలు అందజేసి ఈవీఎం మిషన్ల భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. హోం ఓటింగ్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివరాలు అందించాలని తెలిపారు. మాక్ పోలింగ్ ద్వారా విలువ డిన కాగితాలను ష్ డ్లింగ్ మిషన్ ద్వారా డిస్ట్రాయ్ చేయాలని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

'హోం ఓటింగ్'కు 15 బృందాలు



తొలిఓటు వేసిన వృద్ధురాలు నేరెళ్ల జయలక్ష్మి

మంగళగిరి: మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరాలు పైబడిన వారు 212 మంది ఓటర్లు, 40 శాతం పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులు 240 మంది మొత్తం 452 మంది ఓటర్లు హోం ఓటింగ్‌ను ఎంపిక చేసుకున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ రాజకుమారి శుక్రవారం తెలిపారు. ఈ నేపథ్యంలో వీరి కొరకు 15 పోలింగ్ బృందాలను నియమించినట్లు ఆమె తెలిపారు. ఈ బృందాలు ఈనెల 6వ తేదీ వరకు రూట్ ప్లాన్ ప్రకారం ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరైనా వారి ఇంటి వద్ద లేనట్లయితే మళ్లీ ఈనెల 7, 8 తేదీల్లో మరొక సారి వారి ఇంటికి వెళ్లి ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్లు, బూత్ లెవెల్ ఏజెంట్స్ ప్రక్రియ గమనించడానికి వెళ్లవచ్చునని తెలిపారు. నియోజకవర్గంలో తొలిఓటు నేరెళ్ల జయలక్ష్మి వేసినట్లు రాజకుమారి తెలిపారు.

సంక్షేమ కోట..అభివృద్ధికి పెద్దపీట

- జగనన్న పాలనలో అక్షరాల రూ.2032.67 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం
- అభివృద్ధి పనులకు రూ.655.06 కోట్లు
- సంక్షేమానికి రూ.1377.61 కోట్లు
- రూ.148.95కోట్లతో శరవేగంగా అమరావతి – రాజుపాలెం రోడ్డు నిర్మాణం
- రూ.60.54కోట్లతో మాదిపాడు వద్ద హైలెవెల్ బ్రిడ్జి
- వైద్యశాలల నిర్మాణానికి రూ.17.79 కోట్లు
- రూ.7.25కోట్లతో క్రోసూరులో పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం
- దశాబ్దాల కలలు నెరవేరుస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు నియోజకవర్గంలో ఐదేళ్లలోనే 50 ఏళ్ల అభివృద్ధి



రూ.150 కోట్లతో నిర్మాణం జరుపుకొంటున్న అమరావతి - బెల్లంకొండ డబుల్ రోడ్డు



పెదకూరపాడు: దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు.. అలాంటి పల్లెల అభివృద్ధిని గత తెలుగుదేశం హయాంలో గాలికొదిలేశారు. అభివృద్ధి పనుల పేరుతో కేటాయించిన నిధులను పచ్చచొక్కాలన్నీ ఏకమై పప్పు బెల్లాల్లా పంచుకున్న తీరును చూసి జనం విస్తుపోయారు. ఏ పని మొదలు పెట్టినా పచ్చ గద్దలు అక్కడ వాలిపోయి పర్సంటేజీలు తన్నుకుపోయాయి. 2019 ఎన్నికల్లో టీడీపీ ఘోర ఓటమి చవిచూడటం. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించడం.. ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావుకు పెదకూరపాడు ప్రజల పట్టం కట్టడంతో గ్రామ స్వరాజ్యానికి పునాదులు పడ్డాయి. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలతో పల్లెసీమల్లో నవశకం మొదలైంది. గడిచిన నాలుగేళ్లల్లో ఒక్క పెదకూరపాడు నియోజకవర్గంలోనే అభివృద్ధి పనుల కోసం రూ.655.06 కోట్లు, సంక్షేమం కోసం అక్షరాల రూ.1377.61 కోట్లు కేటాయింపు చేశారు. రూ.2032.67 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పనులు జరుగుతుండటం విశేషం.

పల్లె ప్రజలకు ఆధునిక వైద్యం...



అచ్చంపేటలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నియోజకవర్గంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో వైద్యశాలలు నూతన హంగులను సంతరించుకున్నాయి. పెదకూరపాడు, అమరావతిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను రూ.11.89కోట్లతో నిర్మించారు. అత్తలూరు, అచ్చంపేట, చంద్రాజుపాలెం, 75త్యాళ్ళూరు, క్రోసూరులలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రూ.7.20 కోట్లు నిర్మించారు.

రహదారులు రయ్..రయ్..



శరవేగంగా జరుగుతున్న అమరావతి - రాజుపాలెం రోడ్డు నిర్మాణ పనులు

అమరావతి – రాజుపాలెం ఆర్ అండ్ బీ రహదారి రూ.148.95 కోట్ల నిధులతో నిర్మాణం జరుగుతుంది. అచ్చంపేట మండలం మాదిపాడు వద్ద కృష్ణానదిపై హై లెవెల్ బ్రిడ్జి పనులు రూ.60.54 కోట్లతో జరుగుతున్నాయి. అమరావతి – తుళ్లూరు, పెద్ద మద్దూరు వద్ద హైలెవెల్ బ్రిడ్జి రూ.42 కోట్లతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పెదకూరపాడు – లింగంగుంట్ల, కన్నెగండ్ల, ఆత్తలూరు, పాటిబండ్ల, కాశిపాడు రహదారులను నిర్మించారు.

అభివృద్ధిలో ప్రథమం..

పూర్తిగా గ్రామీణ ప్రాంతమైన పెదకూరపాడు నియోజకవర్గంలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సాకారం చేశారు. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన దరిమిలా పెదకూరపాడు నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా జరిగింది. అందుకు ఉదాహరణలు ఇవే...

ఎన్నడూ లేని అభివృద్ధి..

- నియోజకవర్గవ్యాప్తంగా 14 ముస్లిం, 33 ఎస్సీ, ఎస్టీ, బీసీ కమ్యూనిటీ హాల్స్‌ను రూ.5.80 కోట్ల నిధులతో నిర్మించారు. గత 40 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న అచ్చంపేట మండలం సత్తెమ్మ తల్లి దేవాలయం టెంపుల్ ఎకో పార్క్ కింద అన్ని అటవీశాఖ అనుమతులతో అభివృద్ధికి రూ.64.50 లక్షలు నిధులతో పనులు చేశారు.
- గత 40 సంవత్సాలుగా ఇవ్వని బెల్లంకొండ మండలం రామాజినేయపురం వారికి పట్టాలు, వారికి అంగన్‌వాడీ భవనం, ఎంపీపీ స్కూల్, సీసీ రోడ్లు రూ.90 లక్షలతో నిర్మించారు.
- అమరావతి మండలం వైకుంఠపురం వేంకటేశ్వర స్వామి దేవస్థానంకు ఘాట్ రోడ్డు ఏర్పాటు, టీటీడీకి అప్పగింతకు అనుమతులు.
- పెదకూరపాడు, తాళ్లచెరువు, పారుపల్లి, మండేపూడి ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి హైడ్రలాజికల్ క్లియరెన్స్
- ఎంపీ నిధులతో రూ.1.30కోట్లతో 12 పనులు
- గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా 70 సచివాలయాల పరిధిలో సీసీ రోడ్డు, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.14 కోట్లు కేటాయింపు
- 29 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, మరమ్మతులకు రూ.3.80 కోట్లు
- 50 సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.8.34 కోట్లు
- 80 సీసీ రోడ్లుకు రూ.33.50 కోట్లు
- 70 సచివాలయాల భవనాల నిర్మాణానికి రూ.26.65 కోట్లు
- హెల్త్ వెల్ నెస్ సెంటర్లు 56 నిర్మాణానికి రూ.9.80కోట్లు
- 29 డిజిటల్ లైబ్రరీల నిర్మాణానికి రూ. 4.64 కోట్లు
- పంచాయతీ తారురోడ్లుకు రూ.23.73 కోట్లు
- అర్ అండ్ బీ రోడ్ల నిర్మాణానికి రూ.27.09 కోట్లు
- జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు రూ.81.24 కోట్లు
- మిల్క్ బూత్ సెంటర్ల నిర్మాణానికి రూ.78లక్షలు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం..



నాలుగేళ్లలో నియోజకవర్గంలో అక్షరాల రూ.2200 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం చేశాం. ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా సీఎం జగన్ నెరవేర్చారు. గత 50 సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని ఐదేళ్లలోనే మేము చేశాం. అందుకే మళ్లీ ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నాం. పెదకూరపాడు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

–నంబూరు శంకరరావు, ఎమ్మెల్యే, పెదకూరపాడు

మారిన పాఠశాలల రూపురేఖలు



75 త్యాళ్లూరులో నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన జెడ్పీ పాఠశాల

నాడు-నేడు ద్వారా నియోజకవర్గంలో పాఠశాలల మరమ్మత్తులు, అదనపు గదులు, ప్రహరీలు ఇలా రూపురేఖలు మారిపోయాయి. నాడు-నేడు కింద పాఠశాలల అదనపు గదులు, ప్రహరీలకు రూ.68.58కోట్లతో అభివృద్ధి.. కస్తూర్బా పాఠశాల, రెసిడెన్షియల్ స్కూల్ నూతన భవనాలకు రూ.4.20 కోట్లు, క్రోసూరు పాలిటెక్నిక్ కళాశాలకు రూ.7.25కోట్లు వెచ్చించి నిర్మించారు.

సంక్షేమం అంటే ఇదే...

- పెదకూరపాడు నియోజకవర్గంలో పెన్షన్ల పథకం ద్వారా 41429 మందికి రూ.466.07 కోట్లు
- రైతు భరోసా కింద 41,722 మంది రైతులకు రూ.225 కోట్లు
- జగనన్న ఇళ్ల నిర్మాణానికి 9251 మంది లబ్ధిదారులకు రూ.166.51 కోట్లు
- ఇళ్ల స్థలాలకు 1,31,160 కి రూ.82.52 కోట్లు
- అమ్మఒడి పథకం ద్వారా 27,720 మందికి రూ.116.42 కోట్లు
- ఆసరా (డ్వాక్రా రుణమాఫీ) కింద 39,144 మందికి రూ.90.48 కోట్లు
- వైఎస్సార్ చేయూత కింద 15,214 మందికి రూ.85.57 కోట్లు
- జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా 15,552 మందికి రూ.37.35 కోట్లు
- వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 4687 మందికి రూ.18.41 కోట్లు
- జగనన్న వసతి దీవెన పథకం ద్వారా 8918 మందికి రూ.1049 కోట్లు
- జగనన్న విద్యా కానుక ద్వారా 23,460 మందికి రూ.11.26 కోట్లు
- జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా ఐదుగురికి రూ. 17లక్షలు
- వైఎస్సార్ బీమా పథకం ద్వారా 573 మందికి రూ.9.13 కోట్లు
- సున్నా వడ్డీ పథకం ద్వారా 52,183 మందికి రూ.5.72 కోట్లు
- ఈబీసీ నేస్తం పథకం ద్వారా 4122 మందికి రూ.6.18 కోట్లు
- కాపు నేస్తం పథకం ద్వారా రూ.2339 మందికి రూ.5.68 కోట్లు
- వైఎస్సార్ చేదోడు ద్వారా 2476 మందికి రూ.7.42 కోట్లు
- సున్నా వడ్డీ పంట రుణాలు ద్వారా 10,196 మందికి రూ.3.68 కోట్లు
- ఎంట నష్టం కింద 4457 మంది రైతులకు రూ.3.38 కోట్లు
- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 716 మంది బాధితులకు రూ.5.18 కోట్లు
- వాహన మిత్ర పథకం ద్వారా 1021 మందికి రూ.2.28 కోట్లు
- వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం ద్వారా 2140 మందికి రూ.1.69 కోట్లు
- పాస్టర్లు 183మందికి రూ.91లక్షలు
- అర్చకులు 168 మందికి రూ.84లక్షలు
- ఇమామ్‌లు 13 మందికి రూ.65లక్షలు
- నేతన్న నేస్తం ద్వారా 19 మందికి రూ.76 లక్షలు
- లా నేస్తం ద్వారా ఏడుగురికి రూ.42 లక్షలు
- మత్స్యకార భరోసా ద్వారా ఇద్దరికి రూ. 4లక్షలు
- జగనన్న తోడు ద్వారా 3816 మందికి రూ.18 లక్షలు
- 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల కింద 2372 మందికి రూ.7.59కోట్లు
- మొత్తం 3,33,225 మంది లబ్ధిదారులకు సంక్షేమం పథకాల ద్వారా రూ.1377.61 కోట్లు మంజూరయ్యాయి.







పల్నాడు జిల్లాలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల ప్రచారం హోరెత్తుతోంది. గురజాల, మాచర్ల, వినుకొండ నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణ పరిధిలోని 15వ వార్డులో గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. దుర్గి మండలంలో ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రచారం నిర్వహించారు. వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

రేపు గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న హనుమంత నాయక్, తదితరులు

కారెంపూడి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్టీల ఆత్మీయ సమావేశం మాచర్ల మానుకొండ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం జరుగుతుందని పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో గిరిజన నాయకులతో కలసి ఆయన మండలంలోని సుగాలి, ఎరుకల, యానాది కాలనీలలో తండాలలో శుక్రవారం పర్యటించారు. అక్కడ వారిని కలసి సమావేశానికి తరలివచ్చి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఎస్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎస్టీల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. మరింతగా అభివృద్ధి చెందేందుకు ఎస్టీలు ఐకమత్యంగా ఉండి వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పర్యటనలో వివిధ హోదాల ఎస్టీ సంఘాల నాయకులు ప్రతినిధులు సభావత్ రవి నాయక్, రమావతు మాధ్యానాయక్, రమావతు శ్రీను నాయక్, యాకసిరి తిరుపతిరావు, ఎస్.రంగానాయక్, ఎం.బాలాజీ నాయక్, ఎం.అంజనీకుమార్ నాయక్, రేఖానాయక్, ఎం.స్వతంత్ర్య నాయక్, బి.రాము నాయక్, ఎం.సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌తో కిలారి మాటామంతి

పట్నంబజారు: గుంటూరు జిల్లా పరిధిలోని స్టేడియంలు, వాకింగ్ ట్రాక్‌లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి రోశయ్య పేర్కొన్నారు. గుంటూరు నగరం తూర్పు నియోజకవర్గంలో ఉన్న బ్రహ్మానందరెడ్డి స్టేడియం, ఆర్టీసీ కాలనీలోని వాకింగ్ ట్రాక్‌లను శుక్రవారం ఆయన పరిశీలించారు. వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ..అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడుతున్న తనను, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్ నూరిఫాతిమాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పల్నాడు గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తాం

- రైతులు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది
- వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పీఆర్కే
- జనజాతరను తలపించిన ముటుకూరు ఎన్నికల ప్రచారం



మాట్లాడుతున్న అనిల్‌కుమార్ యాదవ్, ప్రచారరథంపై ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి: విశ్వసనీయతకు, నయవంచనకు మధ్య జరిగే సంగ్రామంలో విలువలు, విశ్వసనీయత కలిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావటం ఖాయమని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ముటుకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు భారీఎత్తున పాల్గొని తమ అభిమానాన్ని, మద్దతు తెలిపారు. కంచరగుంట, మంగాపురం తండా గ్రామాలలో వైఎస్సార్ సీపీ శ్రేణులు నేతలను భారీ గజమాలలతో సత్కరించారు. దుర్గి నుంచి ముటుకూరు వరకు 10కి.మీల దారి పొడవునా వేలాదిగా ప్రజలు తరలివచ్చి బైకులు, కార్లుతో ర్యాలీ నిర్వహించారు.

- అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో జగనన్న ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసి మీ ఇంట్లో మేలు జరిగితేనే ఓట్లు వేసి దీవించాలని కోరిన దమ్మున్న నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. మాజీ సీఎం చంద్రబాబు పచ్చి అవకాశవాదని, కేవలం అధికారం కోసమే జనసేన, బీజేపీలపై ఆధారపడి ఎన్నికలకు సిద్ధపడ్డాడని, కానీ సీఎం జగన్ ప్రజలకు మేలు చేసి ఓట్లు అడిగి మరలా అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నారని, ఇద్దరికి మధ్య తేడాలను ప్రతి ఒక్క ఓటరూ, సమాజం గుర్తించాలని కోరారు.
- ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి మేలు చేసిన చరిత్ర తనదని, కేవలం ఎన్నికల సమయంలో మాయమాటలు, మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న టీడీపీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకట్రామయ్య, సర్పంచ్ గొంది నాసరయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులిమెల ప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ మాచర్ల అన్నపూర్ణ, ఏసయ్య, కటకం చిన వెంకటయ్య, పులిమెల మాణిక్యం, కట్టెబోయిన రవి, కొల్లి హనుమయ్య, సొసైటీ మాజీ చైర్మన్ కేశంశెట్టి పెద అంజయ్య, జాస్తి రామ్మూర్తి, రామిశెట్టి బాబురావు, ముటుకూరు శివ, మాచర్ల మైఖేల్, పుట్టా మారుతి, లింగా గురవయ్య, జిల్లెలమూడి శేషయ్య, తోటకూర శంకర్, ఆచారి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులున్నారు.

19,095 మందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

- వీరిలో ఇతర జిల్లాల వారు 2,513 మంది
- 5 నుంచి 7వతేదీలోగా ఓటు వేయాలి
- జిల్లాలో 1350 మందికి హోం ఓటింగ్ సౌకర్యం
- కలెక్టర్ ఎల్.శివశంకర్

నరసరావుపేట: జిల్లాలో ఎన్నికల విధులకు హాజరవుతున్న 19,095మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని, వీరిలో ఇతర జిల్లాలకు చెందిన వారు 2513 మంది ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 5వ తేదీన పీఓలు, ఏపీఓలు, మైక్రో అబ్జర్వర్లు తమ పోస్టల్ బ్యాలెట్‌ను ఎక్కడ ఓటర్లుగా నమోదయ్యారో ఆ నియోజకవర్గంలోనే వినియోగించుకోవాలన్నారు. 6వ తేదీన పోలీసు సిబ్బంది, పల్నాడు జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటర్లుగా నమోదైన వారు ఏ ఆర్ఓ దగ్గర దరఖాస్తు చేసుకున్నారో ఆ నియోజకవర్గంలోనే ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 7వ తేదీన డ్రైవర్లు, క్లీనర్లు, వీడియో గ్రాఫర్లు, అత్యవసర సర్వీసుల్లో పనిచేసే 3 శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలివే..

జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేందుకు పెదకూరపాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిలకలూరిపేటలో గణపవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల, సత్తెనపల్లిలోని జడ్పీ బాలికల హైస్కూలు, వినుకొం



డలో లయోలా పాఠశాల, గురజాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మాచర్లలో జడ్పీ బాలిక హైస్కూలు కేటాయించామన్నారు. వీటిలో ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

1350 మందికి హోం ఓటింగ్..

జిల్లాలో 85ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు వారు కోరుకున్నచోట, ఇంటివద్ద ఓటు వేసేందుకు ఈనెల 8, 9 తేదీల్లో హోం ఓటింగ్ సదుపాయం కల్పించామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో 85 ఏళ్లు పైబడిన వృద్ధులు 714మంది, దివ్యాంగులు 636 మందితో కలిసి మొత్తం 1350 మంది ఉన్నారన్నారు. 7వ తేదీ ముందురోజు హోం ఓటింగ్ వినియోగించుకునే వారికి ఎన్నికల సిబ్బంది సమాచారం అందజేస్తారన్నారు. పీఓ, ఏపీఓ, మైక్రో అబ్జర్వర్లు, బీఎల్ఓ, సెక్టార్ ఆఫీసర్, పోలీసు సిబ్బంది, వీడియో గ్రాఫర్లు హోం ఓటింగ్‌లో పాల్గొంటారన్నారు.

- పెదకూరపాడు నియోజకవర్గంలో హోం ఓటింగ్‌ను 200మంది వినియోగించుకోవాల్సివుండగా వారికోసం ఐదు పోలింగ్ టీములను ఏర్పాటు చేశామన్నారు. చిలకలూరిపేటలో 159 మందికి 4 టీములు, నరసరావుపేటలో 181 మందికి 4 టీములు, సత్తెనపల్లిలో 263 మందికి 8 టీములు, వినుకొండలో 367మందికి 10 టీములు, గురజాలలో 18మందికి 2 టీములు, మాచర్లలో 162మందికి 8 టీములు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు హోం ఓటింగ్ సౌకర్యం కల్పించామన్నారు.